# మనం
## హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్

గురువారం | 22 | అక్టోబర్ | 2026 పేజీలు: 5




సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని సీఎం పేర్కొన్నారు. అమరుల కుటుంబాలను ఆదుకునేందుకు ఎక్స్గ్రేషియా మొత్తాన్ని భారీగా పెంచుతున్నట్లు సీఎం తెలిపారు.

# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం





హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి సేవలు వెలకట్టలేనివని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.బుధవారం నగరంలోని గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి. ఆనంద్,పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరుల సేవలను స్మరిస్తూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు.

2

సీఎం రేవంత్ రెడ్డి
అమరుల కుటుంబాలకు భారీ ఊరట..
రూ. 2 కోట్ల వరకు ఎక్స్గ్రేషియా పెంపు
2027 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీల భర్తీ..
మరో 5 వేల ఉద్యోగాలకు చర్యలు



# పారిశుద్ధ్య కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



3

వేతనాలు, బీమా, నియామకాల్లో పారదర్శకతపై జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సమీక్ష..
జీవోటి మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి..
సమన్వయం కోసం ఎంఎంసీలో నోడల్ అధికారి నియామకం..

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా దసరా వేడుకలు

మేడ్చల్, అక్టోబర్ 21: ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ జిల్లాలో దసరా వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయమే లేచి ఆలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకున్నారు. అనంతరం వాహన పూజలను నిర్వహించారు. మేడ్చల్ తో పాటు శామీర్పేట్, అలియాబాద్ మూడు చింతలపల్లి కుత్బుల్లాపూర్, బాల్ నగర్ అమీర్పేట్ కుక్కట్ పల్లి గుండ్ల పోచంపల్లి తూముకుంట లో దసరా వేడుకలను కనుల పండువగా జరుపుకున్నారు.



3

# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం



















**సీఎం రేవంత్ రెడ్డి**

**అమరుల కుటుంబాలకు భారీ ఊరట..**

**రూ. 2 కోట్ల వరకు ఎక్స్గ్రేషియా పెంపు**

**2027 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీల భర్తీ..**

**మరో 5 వేల ఉద్యోగాలకు చర్యలు**

హైదరాబాద్, అక్టోబర్ 21(మనం న్యూస్): పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి సేవలు వెలకట్టలేనివని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.బుధవారం నగరంలోని గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి  ముఖ్య అతిథిగా పాల్గొని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి. ఆనంద్,పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరుల సేవలను స్మరిస్తూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు.

సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని సీఎం పేర్కొన్నారు. అమరుల కుటుంబాలను ఆదుకునేందుకు ఎక్స్గ్రేషియా మొత్తాన్ని భారీగా పెంచుతున్నట్లు సీఎం తెలిపారు. గతంలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు రూ. 40 లక్షలుగా ఉన్న ఎక్స్గ్రేషియాను రూ. 1 కోటికి, ఎస్ఐలకు రూ. 1.25 కోట్లకు, అలాగే ఐపీఎస్ అధికారులకు రూ. 2 కోట్ల వరకు పెంచినట్లు ఆయన వెల్లడించారు.

**హోంగార్డుల సంక్షేమానికి పెద్దపీట...**

హోంగార్డుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ విధి నిర్వహణలో మరణించిన హోంగార్డుల ఎక్స్గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని సీఎం డీజీపీని ఆదేశించారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు అధికారుల పిల్లల చదువుల కోసం 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో కీలకమని, అందుకే పోలీస్ శాఖకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పోలీసు శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నామని, 2027 నాటికి అన్ని ఖాళీలను పూర్తిగా భర్తీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని, ట్రాన్స్జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచామని సీఎం వెల్లడించారు.



**ఆధునిక సాంకేతికత..**

కాలంతో పాటు మారుతున్న నేర స్వభావాన్ని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖను ఆధునీకరిస్తూ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సాంకేతికత ఎంత పెరిగినా పోలీసుల మానవీయ దృక్పథం మాత్రం మారకూడదని ఆయన సూచించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వ్యాప్తిని అణచివేసేందుకు 'ఈగల్ ఫోర్స్' పనితీరు అద్భుతంగా ఉందని, కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపేందుకు 'టీజీ సేఫ్'ను తీసుకువచ్చామని సీఎం వివరించారు. మహిళల భద్రతను బలోపేతం చేసేందుకు 'షీ టీమ్స్'తో పాటు 'స్టాండ్ విత్ హర్', 'స్పందన - తక్షణ రక్షణ బృందాలను' ప్రారంభించామని ఆయన తెలిపారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించి బాధితులకు తక్షణ న్యాయం అందించాలని, మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యతే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం పిలుపునిచ్చారు.











# పారిశుద్ధ్య కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

**వేతనాలు, బీమా, నియామకాల్లో పారదర్శకతపై జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సమీక్ష..**

**బీవోటీ మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి.. సమన్వయం కోసం ఎంఎంసీలో నోడల్ అధికారి నియామకం..**

సికింద్రాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్) నగర పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు హర్దీప్ సింగ్ గిల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఐఏఎస్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం, బీమా సదుపాయాలు కల్పించడం, నియామకాల్లో నిబంధనలు పాటించడం, పని ప్రదేశాల్లో భద్రతను మెరుగుపరచడంపై చర్చించారు..పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగపరంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, వారికి గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాలని సమావేశంలో ప్రాధాన్యతనిచ్చారు. వేతనాలు, బీమా, ఇతర సంక్షేమ ప్రయోజనాలు నిబంధనల ప్రకారం అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కార్మికుల నియామకాలు పారదర్శకంగా జరగడంతోపాటు, వారి హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సమీక్షించారు..మరోవైపు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీవోటి (బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్ఫర్) మరుగుదొడ్ల నిర్వహణపైనా ప్రత్యేకంగా చర్చించారు.



మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అక్కడ పనిచేసే సిబ్బందికి అవసరమైన భద్రత, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ అంశాల అమలులో వివిధ విభాగాలు, జోనల్ కార్యాలయాల మధ్య సమన్వయం పెంచేందుకు తార్నాకలోని ఎంఎంసీ ప్రధాన కార్యాలయంలో నోడల్ అధికారిని నియమించారు. సంబంధిత సమస్యల పరిష్కారం, తదుపరి చర్యల పర్యవేక్షణలో ఈ అధికారి కీలకంగా వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్, ఏఎంఓహెచ్ వెంకటరమణ, సైబరాబాద్ ఏఎంఓహెచ్ రవి తదితర అధికారులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని మెరుగుపరచడంతోపాటు, వారి సేవా పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా దసరా వేడుకలు




మేడ్చల్, అక్టోబర్ 21: ( మనం జిల్లా ప్రతినిధి)( మేడ్చల్ జిల్లాలో దసరా వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయమే లేచి ఆలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకున్నారు.

అనంతరం వాహన పూజలను నిర్వహించారు. మేడ్చల్ తో పాటు శామీర్పేట్, అలియాబాద్ మూడు చింతలపల్లి కుత్బుల్లాపూర్, బాల్ నగర్ అమీర్పేట్ కుక్కట్ పల్లి గుండ్ల పోచంపల్లి తూముకుంట లో దసరా వేడుకలను కనుల పండువగా జరుపుకున్నారు. దసరా అనేది చెడుపై విజయ సాధించడం. ఇందులో భాగంగా వాడ వాడలలో మహిషాసురుడి దహన కార్యక్రమాలను కన్నుల పండుగ గా నిర్వహించారు.

**జమ్మి పూజ**

విజయదశమి ( దసరా) రోజున జమ్మి చెట్టును ( శమీ వృక్షం ) ను పూజించడం మన సంప్రదాయం. పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను శమీ చెట్టుపై దాచి విజయం సాధించడం, శ్రీరాముడు రావణాసురుని పై యుద్ధానికి వెళ్లే ముందు పూజిస్తారు. జమ్మి ఆకులను బంగారంలా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో జమ్మి పూజ నిర్వహించి జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

**మేడ్చల్లో ఘనంగా మహిషాసురుడి దహనం**

మేడ్చల్ పట్టణంలో మహిషాసురుడి దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారీ మహిషాసురుడి విగ్రహాన్ని తయారు చేసి వందలాది పట్టణ ప్రజల సమక్షంలో పుర ప్రముఖులు మహిషాసురుడి విగ్రహాన్ని దహనం చేశారు. ఇందులో పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

**ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

మహిసాసురుడిపై దుర్గామాత సాధించిన విజయానికి గుర్తుగా

శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం సర్వసాధారణం. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లాలో సైతం శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. వాడవాడల్లో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి అత్యంత భక్తిశ్రద్ధల మధ్య శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్ చుట్టూ వివాదాలే

**ఒకప్పుడు వివాదాలతో వార్తల్లోకెక్కిన సీఎంఆర్ షాపింగ్ మాల్ భవనం**

**ఇప్పుడు తాజాగా మరో వివాదంలో సీఎంఆర్ షాపింగ్ మాల్**

**వెండి నాణెం ఇస్తామని ఆఫర్ పెట్టి వెండి పూత నాణెం ఇవ్వడంపై విమర్శలు**




మేడ్చల్, అక్టోబర్ 21: ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ వివాదాలతో హైలెట్ అయింది. షాపులో కొన్న బట్టల నాణ్యతతో కానీ, షాపింగ్ మాల్ యాజమాన్యం సిబ్బంది మంచితనంతో కానీ సీఎంఆర్ షాపింగ్ మాల్ హైలెట్ కాలేదు.. వివాదాలతోనే వివాదాలతోనే అందరి నోట్లో నానుతుంది భవన నిర్మాణం సమయంలోనే ఈ భవనంపై భారీ ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ భవనంలో ఏర్పాటుచేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ సైతం వివాదస్పద నిర్ణయాలతో విమర్శలను ఎదుర్కొంటుంది.

**మొదటినుండి వివాదాలే**

సిఎంఆర్ షాపింగ్ మాల్ విషయంలో మొదటి నుండి వివాదాలే సాగుతున్నాయి. మొదట్లోనే ఈ భవన నిర్మాణం విషయంలోనే పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.

భవన నిర్మాణం సమయంలోనే దీనికి ఈ ఈ భవన నిర్మాణం పై కోర్టులో కేసు సాగుతుండగా భవనాన్ని నిర్మించారంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ఫైర్ ఎన్ ఓ సి, ట్రేడ్ లైసెన్స్, విద్యుత్ కనెక్షన్ అనుమతి, మంచినీరు, డ్రైనేజ్ కనెక్షన్, భవనం నిర్మాణం అనంతరం జారీ చేసే ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ లేకున్నా భవనాన్ని సిఎంఆర్ షాపింగ్ మాల్ కు అద్దెకి ఇచ్చారని అప్పట్లో జోరుగా విమర్శలు వచ్చాయి. పత్రికలలో సైతం ప్రధాన శీర్షికలలో కథనాలు సైతం వచ్చాయి. అయినా ఎవరు దీనిపై పెద్దగా స్పందించకపోవడంతో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసి బిజినెస్ చేసుకుంటున్నారు.

**మరో తాజా వివాదం**

ఇన్ని వివాదాల మధ్య సాగుతున్న సీఎంఆర్ షాపింగ్ మాల్ మరో తాజా వివాదంలో చిక్కుకుంది. బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో పెట్టుకుని రూ. 5 వేల బిల్లు చేస్తే వెండి నాణెం ఇస్తానని ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్ కు సంబంధించిన బోర్డులను సీఎంఆర్ షాపింగ్ మాల్ భవనం ముందు తో పాటు షాపింగ్ మాల్ లో బోర్డులను అమర్చింది. ఇది చూసిన వినియోగదారులు రూ. 5 వేల బిల్లు చేసే స్తోమత లేకున్నా వెండి నాణెం కోసం రూ. 5 వేల బిల్లును చేసి సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం ఇచ్చిన వెండి నాణ్యం తీసుకొని ఇంటికి వెళ్లారు. ఇంటికి వెళ్ళాక దాని పరిశీలించగా వెండి నాణెంకు బదులు వెండి పూతతో చేసిన నాణెమును ఇచ్చారని వినియోగదారులు గుర్తించి లబోదిబోమంటున్నారు. మేడ్చల్ కు చెందిన పవన్ అనే వినియోగదారుడు ఈ విషయాన్ని షాపింగ్ మాల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా మేము వెండి డి పూతతో కూడిన నాణెమా లేక ఇంత మోతాదులో వెండి నాణెం ఇస్తామని ఎక్కడ ఎక్కడ చెప్పలేదని సమాధానం ఇవ్వడంతో సదరు వినియోగదారుడు షాక్ అయ్యారు. దాదాపు 100 రూపాయల విలువ చేసే వెండి పూత నాణెం కోసం అదనంగా రూ. 2 వేల రూపాయలు చెల్లించామా అంటూ సదరు వినియోగదారుడు పవన్ వాపోయారు. బయట బోర్డు చూసి వెండి నాణెం వస్తదన్న ఆశతో ఆర్థిక స్తోమత లేకున్నా రూ. 2 వేల బిల్లు చేశామని, తీరా సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం వెండి పూతతో కూడిన నాణెంను చేతుల పెట్టడంతో మోసపోయామని అర్థమైందని ఆరోపించారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు దేశానికి స్ఫూర్తిదాయకం

**ప్రజల భద్రత కోసం పోలీసుల అంకితభావం వెలకట్టలేనిది.. అమరుల సేవలను స్మరించుకుంటూ శ్రీరామ్ వెంకట్ ఘన నివాళులు..**







సికింద్రాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్) సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా లెక్చువల్ సెల్ ఇంచార్జ్ శ్రీరామ్ వెంకట్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమర వీరులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సీఐ దాసుని మర్యాదపూర్వకంగా కలిశారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పండుగలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు సహా ప్రతి సందర్భంలోనూ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తు పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. అమరవీరుల కుటుంబాలు చేసిన త్యాగాలను కూడా సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. చట్టాలను గౌరవించడం, పోలీసులకు సహకరించడం, శాంతి సామరస్యాలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజలంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలో, ప్రజా భద్రతలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, అమరుల త్యాగాలు దేశానికి గర్వకారణమని శ్రీరామ్ వెంకట్ కొనియాడారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

---

# గుర్తుతెలియని వృద్ధుడి మృతి

**బస్టాప్ సమీపంలో అపస్మారక స్థితిలో గుర్తింపు.. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత..**



సికింద్రాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్) సికింద్రాబాద్ లోని 31వ బస్టాప్ సమీపంలో అపస్మారక స్థితిలో కనిపించిన గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మార్కెట్ పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 10న మధ్యాహ్నం 2.02 గంటలకు పిల్లర్ నంబర్ 961 వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు డయల్-100కు సమాచారం అందింది. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వైద్య పరీక్షల అనంతరం అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సుమారు 65 నుంచి 70 ఏళ్ల వయస్సు కలిగిన ఆ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అక్టోబర్ 19న ఉదయం 10.12 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తెల్లని బనియన్, తెల్లని ధోవతి ధరించి ఉన్నాడని, అతడి వివరాలు తెలియరాలేదని పేర్కొన్నారు. మృతుడి ఆచూకీ, కుటుంబ సభ్యుల వివరాలు గుర్తించేందుకు మార్కెట్ పోలీస్ స్టేషన్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. మృతుడిని గుర్తించిన వారు సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

---

# అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**బతుకమ్మ, దుర్గామాత పాటలతో మహిళలు కోలాటాలు.. పండగ వాతావరణం లో 11వ వార్డ్**





చేవెళ్ల, అక్టోబర్ 21(మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి11వ వార్డ్ లో మంగళవారం నాడు విజయదశమి (దసరా) వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కౌన్సిలర్ ఫ్లెండ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ సందర్భంగా......వార్డుకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ, దుర్గామాత పాటలు ఆలపిస్తూ కోలాటాలు ఆడారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ఎంతో కనులవిందుగా సాగాయి. మహిళల ఆటపాటలు, భక్తిగీతాలతో ఇబ్రహీంపల్లిలో పండుగ సందడి నెలకొంది. విజయదశమి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు...

---

# చెడుపై మంచి విజయం సాధించడమే దసరా సందేశం

**తుకారాంగేట్ లో పహాడీ హనుమాన్ ఆలయం వద్ద రావణ దహనంలో పాల్గొన్న పద్మారావు గౌడ్..**



సికింద్రాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్) చెడుపై మంచి విజయం సాధిస్తుందనే గొప్ప సందేశాన్ని దసరా పండుగ సమాజానికి అందిస్తుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. అడ్డగుట్ట తుకారాంగేట్ లోని పహాడీ హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని రావణ దహన కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దసరా వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రావణ దహన కార్యక్రమంతో ఆ ప్రాంతంలో పండుగ సందడి నెలకొంది.

---

# దళితులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత హనోక్ ఆనంద్**



చేవెళ్ల, అక్టోబర్ 21(మనం న్యూస్): దళితులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత హనోక్ ఆనంద్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం చేవెళ్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనోక్ ఆనంద్ మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్షకు, దళితులపై దాడులకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేగడి ఘనపూర్లో జరిగిన ఘటనపై సమగ్ర...విచారణ చేపట్టి, దాడికి బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడే వారిపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హనోక్ ఆనంద్ హెచ్చరించారు.

# పూడూరులో ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవ ఊరేగింపు

**లడ్డూను రూ.66వేలకు తోకల రవి..అమ్మవారి డబ్బుల దండా రూ.78వేలకు తక్కించుకున్న కురకుల మహేష్**



మేడ్చల్, అక్టోబర్ 21 : ( మనం జిల్లా ప్రతినిధి ): మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పూడూరు గ్రామంలో దుర్గామాత నిమజ్జనోత్సవ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ పురోహితులు వెంకట్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన తోకల రవి రూ.66 వేలకు అమ్మవారి లడ్డూను దక్కించుకున్నారు.అదేవిధంగా అమ్మవారికి సమర్పించిన డబ్బుల దండాను రాజబొల్లారం గ్రామానికి చెందిన కురుకుల మహేష్ రూ.78 వేలకు కైవసం చేసుకున్నారు.అనంతరం దుర్గామాత నిమజ్జనోత్సవ ఊరేగింపును ప్రారంభించారు.డప్పు చప్పుళ్ళు,భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారి మాలాధారులు నృత్యాలు చేస్తూ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగిన శోభాయాత్ర భక్తులను ఆకట్టుకుంది.అనంతరం గ్రామంలోని ఎర్ర చెరువులో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నసభ్యులు గూడూరు శ్రీధర్ రెడ్డి,కంభం సుమన్,సాయితేజ,బీఆర్ఎస్ నాయకులు బాసుపల్లి రాంరెడ్డి,అకిటి నవీన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కోలా వెంకటేష్, డప్పు కృష్ణ,గ్రామస్తులు తుపాకుల తిరుపతి,తుపాకుల దేవేందర్,తాళ్ల మురళిరెడ్డి,దుండిగాళ్ల శంకర్,జీ. పరమేష్,శేషి కుమార్,మహేందర్,కటకం లక్ష్మణ్, రాజేందర్, విరల్తో పాటు భవానీమాత మాలాధారులు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## జేమ్స్ డైసన్ అవార్డు టాప్-20లో రుద్రాకు చోటు

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్) : జేమ్స్ డైసన్ అవార్డు-2026 గ్లోబల్ టాప్-20లో శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్కు చెందిన 20 ఏళ్ల లింగంపల్లి హిమజ రూపొందించిన 'రుద్రా' చోటు దక్కించుకుందని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాయిస్ ద్వారా పనిచేసే ఈ బ్రెయిలీ ప్రింటర్ దృష్టిలోపం ఉన్నవారు స్వయంగా బ్రెయిలీ పత్రాలను తయారు చేసుకునేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. డైసన్ ప్రిన్సిపల్ ఇంజినీర్, అవార్డు టాప్-20 న్యాయనిర్ణేత కే యోంగ్ నేతృత్వంలోని ఎంపిక ప్రక్రియలో ఈ ఆవిష్కరణ గుర్తింపు పొందిందని తెలిపారు. తుది దశలో సర్ జేమ్స్ డైసన్ విజేతలను ఎంపిక చేయనుండగా, నవంబర్ 4న ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. విజేతలకు 30 వేల పౌండ్ల బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.

## సేవే లక్ష్యంగా అత్తెల్లి కుటుంబం

**చేవెళ్లలో నిరుపేద మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ.. పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలన్న జగన్నాథ్ రెడ్డి..**

చేవెళ్ల, అక్టోబర్ 21(మనం న్యూస్): దసరా పండుగను పురస్కరించుకుని చేవెళ్ల ప్రాంతంలోని నిరుపేద మహిళలకు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి కుటుంబం అండగా నిలిచింది. విజయదశమి సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 600 మందికి పైగా నిరుపేద మహిళలకు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి స్వయంగా నూతన చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంతో పండుగ వేళ మహిళల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా.....జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.... పండుగలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి తమ వంతు సహాయం అందించినప్పుడే పండుగలకు నిజమైన అర్థం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజాసేవకు ప్రాధాన్యమిస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, చేవెళ్ల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు అత్తెల్లి భాగ్యమ్మ, భవాని, మౌనిక, శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహ రెడ్డితో పాటు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు...



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి

**‘ షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి పిలుపు**

షాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహరచన, ఓటరు నమోదు తదితర కీలక అంశాలపై చర్చించేందుకు గురువారం ఉదయం 10 గంటలకు శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ కు షాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని



తెలిపారు. షాబాద్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, ౢఅఇఖి చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మండల పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ౢాఖ్షిఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, ఓబీసీ సెల్ నాయకులు, అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు అందరూ విధిగా హాజరుకావాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో, ఐక్యంగా ముందుకు సాగుదామని, షాబాద్ మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.